# ఎమ్/ఎస్ యస్ ఎల్ వి మైన్స్ & మినరల్స్ .

## వారి

## 30.667 హెక్టార్స్ క్వార్ట్జ్ గని

# సంక్షిప్త సమాచారము

సలహాదారులు

**శ్రీ సాయి మానస నేచర్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్**

ప్లాటు నెం.74/ఏ, 102, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్,

కల్యాణ్ నగర్, హైదరాబాద్ - 38

దూరవాణి-040- 23816333

## సంక్షిప్త సమాచారము

### 1. యోజన వివరణ :

యస్ ఎల్ వి మైన్స్ & మినరల్స్ వారు క్వార్జ్ మినరల్ మైనింగ్ కోసం డైరక్టర్ ఆఫ్ మైన్స్ & జియాలజీ, హైదరాబాద్ నుండి అనుమతి పొందివున్నారు. గని యొక్క విస్తీర్ణం 30.667 హెక్టార్స్. గని కార్యకలాపాలు ఓపెన్ కాస్ట్, డ్రిల్లింగ్ మరియు బ్లాస్టింగ్ ఉపయోగించి నిర్వహించేదరు.

ఈ గని నుండి ప్రతి సంవత్సరం క్వార్జ్ 91,125 టన్నులు ఉత్పత్తి చేయుటకు ప్రతిపాదించబడింది. అందువలన గని యాజమాన్యము వారు ఎస్.ఇ.ఐ.ఏ.ఏ.ఆంధ్రప్రదేశ్ వారి నుండి పర్యావరణ అనుమతి పొందవలసి ఉన్నది. అందుకుగాను ప్రజాభిప్రాయం కోరడమైనది.

### 2. స్థల వివరములు :

ఈ గని ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా, బత్తులపల్లి మండలం, డి.చర్లపల్లి గ్రామం దగ్గరలో వున్నది. ఈ గని లీజ్ ప్రదేశం ఉత్తర అక్షాంశం 14 24’54.8 నుండి 14 25 14.4” వరకు మరియు తూర్పు రేఖాంశము 77 15’30.4” నుండి 77 15 55.0 ” వరకు పరిమితమై వున్నదని సర్వే ఆఫ్ ఇండియా వారి టోపోషీట్ నెం.57ఎఫ్/15లో చూపబడినది.

ఈ గని స్థలమును చేరుటకు పట్టేపురంపల్లె నుండి 1.8 కి.మీల దూరం ప్రయాణం చేయావలసి వున్నది. ఈ గని దగ్గరలో ఉన్న రైల్వేస్టేషన్ రామానుజపల్లిలో వున్నది. ఈ ప్రదేశానికి దగ్గరలో వున్న విమానశ్రయము పుట్టపర్తి, ఇది 30కి.మీల దూరంలో ఉన్నది.

### 2.1 మైనింగ్ విధానము:

ప్రతిపాదిత మైనింగ్ కార్యకలాపాలు ఓపైన్ కాస్ట్ డ్రిల్లింగ్ మరియు బ్లాస్టింగ్ పద్దతి ద్వారా జరుపబడును. స్లర్రి ఎక్స్‌ప్లోజివ్స్ మరియు డిటోనేటర్స్ ఉపయోగించి బ్లాస్టింగ్ చేయుదురు. టిప్పర్ల ద్వారా మినరల్స్ వివిధ ప్రదేశములకు రవాణా చేయబడును.

## 3. ప్రస్తుత పర్యావరణ మట్టము :

### 3.1 వాయు పర్యావరణ:

ఈ ప్రాజెక్టు నందు అక్టోబర్ 2016 నుండి డిసెంబర్ 2016 వరకు 8 స్థలముల నుండి వాయునాణ్యత విలువలను పరిశోధనలను చేసినారు. ఈ పరిశోధనలలో గనిలోని గాలియందు పి.యమ్. 2.5 అంశం 23.3 మైక్రోగ్రాములు / క్యూమీ, పి.యమ్. 10 గరిష్టంగా 52.4 మైక్రోగ్రాములు / క్యూమీ వరకు నమోదైనది. అదే విధముగా సల్ఫర్ డై ఆక్సైడ్ మరియు నైట్రస్ ఆక్సైడ్ అంశములు గరిష్టంగా 14.7 యరియు 17.5 మైక్రోగ్రాములు / క్యూ.మీ నమోదైనది. అలాగే వివిధ గ్రామాల్లోని గాలి యందు పి.యమ్ 2.5 సగటున 17.3 నుండి 23.3 మైక్రోగ్రాములు / క్యూ.మీ. మరియు పి.యమ్.10 సగటున 45.9 నుండి 58.9 మైక్రోగ్రాములు / క్యూ.మీ మరియు సల్ఫర్ డై ఆక్సైడ్ సగటున 10.6 నుండి 14.7 మైక్రోగ్రాములు / క్యూ.మీ మరియు ఆక్సైడ్ ఆఫ్ నైట్రోజన్ సగటున 12.6 నుండి 17.5 మైక్రోగ్రాములు / క్యూ.మీ వరకు నమోదైనది. ఈ అంశములు పరిశీలించినచో వాము మాలిన్యము ప్రభుత్వం వారు సూచించిన పరిమితుల కన్న తక్కువ ప్రమాణములో యున్నవి. ఈ గనిలో ఉత్పత్తి ప్రారంభించినను వాయు పర్యావరణములో చెప్పుకోదగ్గ మార్పులు రావు.

### 3.2 శబ్ధ పర్యావరణము :

గని మరియు చుట్టు ప్రక్కల ఉండే 8 గ్రామల నుండి శబ్ధ కాలుష్యము పరీక్షింపబడినది. శబ్ధ విలువలు గనియందు పగలు గరిష్టంగా 52 మరియు రాత్రి యందు గరిష్ఠంగా 41.7 వివిధ గ్రామాల్లో పగలు 50.8 – 52.6 డిబి(ఎ)రాత్రి 40.7 – 42.3 డిబి(ఎ) గా నమోదైనది. ఈ అంశములను పరిశీలించినచో శబ్ధకాలుష్యం ప్రభుత్వం వారు సూచించిన పరిమితుల కన్న తక్కువ ప్రమాణంలో యున్నవి. ఈ గనిలో ఉత్పత్తి ప్రారంభించనను శబ్ధ పర్వావరణంలో చెప్పుకోదగ్గ మార్పులు రావు.

**3.3 జల పర్యావరణము:**

ఈ ప్రదేశములో ఒక స్థలముల నుండి ఉపరితలనీటినమూనాలను మరియు 4 స్థలముల నుండి భూగర్భ నీటి నమూనాలను సేకరించి నీటిని గుణ పరీశీలన (ఐ.ఎస్. 10500లను అనుసరించి) చేయబడినది. ఈ పరిశీలనలో అన్ని స్థలములలోని భూగర్భ నీరు త్రాగుట కొరకు అనువుగా ఉన్నది.

**3.4 భూ పర్యావరణము :**

ఈ గని చుట్టు ప్రక్కల గ్రామముల నుండి మట్టినమూనాలను సేకరించి వాటి భౌతిక, రసాయన నాణ్యతలను పరిశీలించడమైనది.

**3.5 జీవ పర్యావరణము :**

ఈ ప్రాంతమునందు అరుదైన లేక అంతమొందుచున్న వైద్య గుణములు కలిగిన వృక్షజాతులు మరియు వన్య ప్రాణులు లేవు. సాధారణమైన వృక్ష జాతులు, జంతు జాతులు ఉన్నవి.

**3.6. సామాజిక-ఆర్థిక పర్యావరణము:**

ఈ గని మూలముగా ఈ ప్రాంతపు వాసులకు ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగవకాశములు కలుగుచున్నవని జరిపిన పరిశోధనలో తెలిసింది. ఈ విధముగా ఈ ప్రాంతపు ప్రజల ఆర్థిక స్థోమత గణనీయంగా పెరుగును. ఈ గని కార్యకలాపాల వల్ల ఈ ప్రదేశమునందు విద్యావకాశములు, ఆరోగ్య సంరక్షణ మరియు కమ్యూనికేషన్లు అభివృద్ధి చెందును.

**4. పర్యావరణంపై గని కార్యకలాపాలు( ఉత్పత్తి) వల్ల కలుగు ప్రభావము**

**4.1. వాయు పర్యావరణం :**

ప్రతిపాదిత 91,125 టన్నులు/సం॥కి మినరల్స్ ఉత్పత్తి వలన కలుగు వాయు కాలుష్యాన్ని ఐ.యస్.సి.యస్.టి-3 కంప్యూటర్ మోడలింగ్ ద్వారా గణన చేయడమైనది. ఈ పరిశీలనలో దుమ్ము ఘాడత 67.6

మైక్రోగ్రాములు / క్యూ.మీ ఈ గని కార్యకలాపాల వల్ల పెరుగుతుంది. ఈ నమూనా ద్వారా ప్రతిపాదిత మైనింగ్ వల్ల వాయు పర్యావరణంలో చెప్పుకోదగిన మార్పులు సంభవించవని తేలబడినది.

**4.2 జల పర్యావరణము :**

1. ప్రతిపాదిత మైనింగ్ కార్యకలాపాల వల్ల భూగర్భజల వనరులపై ఎటువంటి ప్రభావం చూపబడదు.

2. ఈ గని ప్రదేశంలో నదులు, కాలువలు వంటివి లేవు.

3. వర్షపు నీరు గని యొక్క ఏటవాలు ప్రాంతాల గుండ ప్రవహించి సీజనల్ నల్లలోకి చేరును.

4. ఈ ప్రతిపాదిత మైనింగ్ కార్యకలాపాల కోసం 12 కిలో లీటర్ల నీరు రోజుకి అవసరమగును. ఇందులో దుమ్ము స్థిమితం కోసం 6.5 కిలో లీటర్లు, 2.5 కిలో లీటర్లు చెట్ల పెంపకం కోసం మరియు డొమెస్టిక్ కోసం 3.0 కిలో లీటర్లు ఉపయోగించెదరు.

5. ఈ మైనింగ్ కార్యకలాపాల నుండి ఎటువంటి వ్యర్థ నీరు జనించదు మరియు విసర్జించబడదు.

**4.3 శబ్ధ పర్యావరణము :**

శబ్ధ విలువలు ప్రతిపాదించిన పరిమితులోనే ఉన్నవి. అందువలన శబ్ధ పర్యావరణంపై ఎటువంటి ప్రభావం ఈ మైనింగ్ కార్యకలాపాలు చూపబడవు.

**4.4 జీవ పర్యావరణము :**

జీవ పర్యావరణంపై ఎటువంటి ప్రభావం చూపబడదు.

**5. పర్యావరణ నిర్వాహణ ప్రణాళిక :**

గని ఉత్పత్తిని ప్రారంభించుట వలన గనిలో కలుగు కాలుష్యమును స్థిమితము చేయుటకు గని యాజమాన్యము వారు ఈ దిగువ సమీకరించిన పద్ధతులను అనుసరించవలెను.

**5.1 వాయు పర్యావరణము :**

గనిలో జనించు దుమ్ము పరిమాణమును తగ్గించుటకు ఈ క్రింద

చూపబడిన విధానములను పాటించెదరు.

1. బాటలపై నీటిని చల్లుట మరియు వెలికితీసిన మినరల్స్ పైన నీటినిచల్లుట.
2. డ్రిల్లింగ్ చేయునపుడు నీరు వాడుట మరియు బ్లాస్టింగ్ చేసాక నీటిని చల్లుట.
3. వాహనాలను మరియు యంత్రాలు రెగ్యూలర్‌గా మెయింటెయిన్ చేయుట.
4. వాయు పర్యావరణమును రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయుట.
5. మొక్కలు బాగా పెంచుట.

**5.2 జల పర్యావరణము :**

1. ఈ గని కార్యకలాపాల వల్ల జల పర్యావరణంపై ఎటువంటి ప్రభావం చూపదు.

2. ఈ మైనింగ్ నుండి ఎటువంటి వ్యర్థ నీరు జనించదు.

**5.3 శబ్ధ కాలుష్యం :**

శబ్ధ కాలుష్యము నియంత్రణ ఈ విధముగా చేయుదురు.

1. రోడ్లకు ఇరువైపులా మరియు గని సరిహద్దుల వెంట చెట్లను నాటుట.
2. గనిలో ఉపయోగించు యంత్రములను సరిగ మెయింటెనన్స్ చేయుట.
3. యంత్రముల వద్ద పనిచేయు సిబ్బందికి శబ్దమును తగ్గించు పరికరాలను ఏర్పాటు చేయుట.

**5.4 వ్యర్థ పదార్థములను పారవేయుట :**

1. ఈ గని నుండి 4050 క్యూ.మీ. మినరల్ వేస్ట్ జనించును తుక్కువ పరిమాణంలో టాప్ సాయిల్ జనించును. టాప్ సాయిలు ను గని యొక్క వెనుక భాగములో నిలువ చేయుదురు.
2. గని చుట్టు చిన్న కాలువలను ఏర్పాటు వలన వర్షపు నీటితో పాటు వ్యర్థ పదార్థాలు పక్కన వున్న వ్యవసాయ భూములలోకి చేరకుండా ఉండును.

**5.5 చెట్ల పెంపకము :**

1. కరువు ప్రదేశాలకు తట్టుకొని ఆకుల సాంద్రత ఎక్కువగా ఉండి, త్వరగా పెరుగునటువంటి వృక్షజాతులను పెంచుట. ఈ చెట్ల పెంపకము వలన వాయు మరియు శబ్ధ కాలుష్యము తగ్గును.

2. ప్రతి సంవత్సరము 225 చెట్లు నాటుదురు మరియు సంరక్షించేదరు.

**6. ముగింపు :**

ప్రతిపాదిత గని కార్యకలాపాల వలన ఎటువంటి వాయు కాలుష్యం కాని, జల కాలుష్యం కాని సంభవించదు.

ప్రతిపాదిత గని కార్యకలాపాల వలన సామాజిక, ఆర్థిక పర్యావరణము అభివృద్ధి చెందును. ఈ ప్రాజెక్టు వలన ఈ ప్రదేశమునందు విద్య, ఉద్యోగ అవకాశములు, కమ్యూనికేషన్ మరియు ఆరోగ్య సంరక్షణాభివృద్ధి చెందును.

పర్యావరణ సమతుల్యమునకు అవసరమైన పద్ధతులను యాజమాన్యము వారు పాటించెదరు. ప్రతి సంవత్సరము 91,125 టన్నుల మినరల్స్ ఉత్పత్తి జరుగు కాలము లోపల వాయు మాలిన్యం పెరగదని గని యాజమాన్యం వారు పరిశీలించడం జరిగినది.